17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 9 ఫిబ్రవరి 2024
పేజీలు : 9

# బీఆర్ఎస్‌కు బిగ్ షాక్!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఫిబ్రవరి08): వికారాబాద్ జిల్లా ఎన్నాళ్ళో జిల్లా ప్రజలు, పట్నం అభిమానులు ఎదురు చూసిన మిగతా 3లో

## పార్లమెంట్ ఎన్నికలకు

# ఈవీఎంలు సిద్ధం

### పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి : కలెక్టర్ సి.నారాయణ రెడ్డి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి08): రాబోవు పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈవీఎంలను సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు.గురువారం ఆయన వికారాబాద్ మండల తహసిల్దార్ కార్యాలయంలో ఓటరు ముసాయిదా తుది జాబితా పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. మిగతా 3లో

## వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్ద నుంచి

# ఓటు వేసుకునే అవకాశం

- అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి
- ఓటర్ల తుది జాబితా విడుదల
- మేడ్చల్ జిల్లాలో 28,75,907 మంది ఓటర్లు
- కొత్తగా పెరిగిన 10, 264 మంది ఓటర్లు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి,08):

ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం దరఖాస్తు చేసుకునే జిల్లాలోని దువ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించనున్నట్లు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లో ఓటర్ల తుది జాబితా ( తప్పొప్పుల సవరణ అనంతరం)ను గురువారం అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో విడుదల చేశారు. అలాగే, తుది ఓటర్ జాబితా పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ – 2024 ప్రకారం నమోదులు, తొలగింపులు అనంతరం సవరించిన ఓటర్ల జాబితా విడుదల చేసినట్టు వెల్లడించారు. ఇందులో, మేడ్చల్ జిల్లా మొత్తంగా 28,75,907 మంది ఓటర్లు నమోదయ్యారని తెలిపారు. అలాగే, జిల్లాలో కొత్తగా 10, 264 మంది ఓటర్లు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఇందులో సర్వీస్ ఓటర్లు 715 మంది, దివ్యాంగులు 26,207 మంది, పురుషులు 14,83,448 మంది, స్త్రీలు 13,92,074 మంది , ట్రాన్స్ జెండర్ 385 మంది ఉన్నారనీ అదనపు కలెక్టర్ వెల్లడించారు. మిగతా 3లో

# మట్టి మాఫియాతో ...గుట్టలు మాయం

- బంగారు బాతులా మారిన అసైన్డ్ భూములు
- చీకటి దందాతో కోట్లు గడిస్తున్న అక్రమార్కులు
- దాడులు జరుగుతున్న మారని తంతు



మహేశ్వరం మేజర్ న్యూస్(ఫిబ్రవరి 8): మండల వ్యాప్తంగా అక్రమ మట్టి మాఫియా రోజు రోజుకు రెచ్చిపోతుంది. అక్రమ మట్టి మాఫియా పై సరైన నిఘా లేక అక్రమార్కులు నిత్యం రాత్రి వేళల్లో టిప్పర్ల ద్వారా అక్రమ మట్టి రవాణా చేస్తూ కోట్లు వెనకేసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. సెలవు రోజులు ఉన్నాయంటే చాలు వారు అడిందే ఆట పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారు. తుమ్మలూరు రెవెన్యూ పరధిలోని అసైండ్ భూముల్లో సహజ సిద్ధంగా ఉన్న వనరులు దాదాపు లేకుండా చేసారు. బావి తరాలకు అందించాల్సిన వనరులపై కన్నేసిన మట్టి మాఫియా స్థానిక అధికార ప్రజాప్రతినిధుల అండతో మట్టిని లూటి చేస్తున్న పట్టించుకోకపోవడం పట్ల స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. సామాన్యులకు గంటెడు మట్టి కావాలంటే లక్ష కోర్వీలు పెట్టె వారు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు, కాంట్రాక్టు పనులకు విచ్చలవిడిగా మట్టిని తరలిచుకుపోవడం ఎలా సాధ్యమని లక్షల మెదళ్ళను తొలిచేస్తున్న ప్రశ్న.. ఏదైన ప్రభుత్వం పనులకు అవసమైతే తప్ప మట్టిని తరలిస్తే ఎలాంటి వాపైన ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకునే అధికారాలు ఉన్న చర్యలు చేపట్టక పోవడమే మట్టి మాఫియాకు వరంగా మారాయి. మండలంలోని అనేక గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ మట్టి రవాణా నిత్య కృత్యం అయ్యింది. ఏలాంటి అనుమతి పత్రాలు లేకుండా యదేచ్ఛగా తరలిస్తున్నా అడిగే నాథుడే కరువైయ్యారు. అక్రమ మట్టి రవాణా జరుగుతున్న విషయాన్ని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్నారు.అనేకరోజులుగా కొనసాగుతున్న మైనింగ్ రెవిన్యూ అధికారులు స్పందించి అక్రమ మట్టి రవాణా కు అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

★ తమ దృష్టికి వస్తే చర్యలు తప్పవు :

మహేశ్వరం తహశీల్థార్ మహమూద్ అలీ : మండల వ్యాప్తంగా మట్టి మాఫియా కట్టడికి ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నామని తమ దృష్టికి వచ్చిన విషయాన్ని సంబంధిత అధికారులతో పర్యవేక్షిస్తూ మట్టి తరలిస్తున్న ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని చట్ట పరంగా చర్యలు తీసుకుంటం.



# ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులుగా బాలునాయక్

### అభినందించి సత్కరించిన ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు, మహిళా విభాగం నాయకురాళ్ళు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 08): లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులైన మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామపంచాయతి పరిధిలోని చెట్లగుట్టతాండకు చెందిన నేనావత్ బాలు నాయక్ ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులుగా నియమితులైనట్లు తెలిపారు. ఈ మేరకు హైద్రాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం నిర్వహించిన లంబాడహక్కుల పోరాటసమితి సమావేశంలో బాలునాయక్‌ను జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించడంతో ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దారావత్ గణేష్‌నాయక్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు అజ్మీరా సుశీలనాయక్ , రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సరోజానాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్రకమిటి నాయకులతో పాటు లంబాడహక్కుల పోరాటసమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నేనావత్ రాజునాయక్, జిల్లా కార్యవర్గసభ్యులు జఠావత్ లాలునాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ యువజన, విద్యార్థి విభాగం నాయకులు అధినందించి సత్కరించినట్లు బాలునాయక్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి లంబాడీల హక్కుల సాధనకు, సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషిచేస్తానని తెలిపారు. తనకు జాతీయ ఉపాధ్యక్షులుగా అవకాశం దక్కేందుకు సహకరించిన లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, నాయకురాళ్ళకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బాలునాయక్ వివరించారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలి

### - వంటేరు నరసింహారెడ్డి లయన్స్ క్లబ్ మెంబర్ - మీర్పేట్ 20 వ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 08); ఎం ఎం సి లోని జిల్లెలగూడ, గాయత్రి నగర్ లో శ్రీ శారద లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ఆవరణలో లయన్స్ క్లబ్ వారి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని స్థానిక కాలనీ అధ్యక్షుడు వంటేరు నరసింహారెడ్డి కోరారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల గూడ శ్రీ శారద లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో లయన్స్ క్లబ్ మెంబర్ 20వ డివిజన్ కాలనీ అధ్యక్షుడు వంటెరు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన కార్యక్రమాని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పత్రికకు ఒక్క ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నేత్రాలయ ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం. వైద్య బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ శిబిరంలో కార్డియాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్తో, గైనకాలజీ, డెంటల్, ఐ, ఫిజియోథెరపీ, పై పరీక్షలు చేయడం జరుగుతుందని అన్నారు. బి పి ఈసీజీ లాంటి వాటికి కూడా ఈ శిబిరంలో పరీక్షల నిర్వహిస్తారని ఈ అవకాశాన్ని మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మునిసిపల్ కార్పొరేషన్ లోని 1, 2, 3,18,19,20,,,21, ల డివిజన్ల ప్రజలు వినియోగించుకోవాలని నరసింహారెడ్డి కోరారు.

# ఎన్‌పిఎల్-7 క్రికెట్ టోర్నమెంట్ విజేతగా ప్రెస్ అండ్ పోలీసు జట్టు

### - సంబురాల్లో మునిగితేలిన ప్రెస్ జట్టు - జట్టు కెప్టెన్ రవికుమార్ గౌడ్, మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌ను దక్కించుకున్న శ్రీరామ్‌కు స్థానికుల ప్రశంసలు





నందిగామ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 08): నందిగామ మండల కేంద్రంలో గురువారం జరిగిన ఎన్ పి ఎల్ 7 క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రెస్ అండ్ పోలీసు జట్టు విజయ కేతనం ఎగురవేసి విజేతగా నిలిచింది. ఈ టోర్నమెంట్‌లో అత్యుత్తమ బ్యాటింగ్‌తో శ్రీరామ్ 40 పరుగులు చేసి జట్టు గెలుపులో కీలక భూమిక పోషించారు. అదే విధంగా ఈ టోర్నమెంట్‌లో మ్యాన్ ఆఫ ది మ్యాచ్‌గా శ్రీరామ్ ఎన్నికయ్యారు. బ్యాటింగ్‌లోను, బోలింగ్‌లోను మంచి ప్రతిభ కనబరిచిన ప్రెస్ అండ్ పోలీస్ జట్టు కెప్టెన్ ఎర్ర రవికుమార్‌గౌడ్‌ను మాజీ క్రికెటర్లు, సీనియర్ క్రీడాకారులు, నందిగామ మాజీ ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా జట్టును గెలిపించిన కెప్టెన్ రవికుమార్‌గౌడ్ ను అభినందిస్తూ సీనియర్ పాత్రికేయులు బోర్ర రమేష్‌కన్నా ప్రత్యేకంగా అభినందిస్తూ జట్టు సభ్యులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులతో పాటు క్రికెట్ జట్టు క్రీడాకారులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండాలి




మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 8)៖ మణికొండ మున్సిపల్‌లోని నార్సింగ్ పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా ఇన్స్‌పెక్టర్‌గా భాధ్యతలు చెపట్టిన హరికృష్ణరెడ్డిని, ఎస్ఓటి ఇన్స్‌పెక్టర్ విజయవర్ధన్ భాధ్యతలు చెపట్టిన సంధర్భంగా ప్రజలందరికి అందుబాటులో ఉండాలని మర్యాధపూర్వకంగా బిఆర్ఎస్ గండిపేట మండల్ మైనార్టి ప్రసిడెంట్ బషీర్ పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ రహీమ్, ఎండి. కలీమ్, ఎం.డి. నూర్, రాజాసింగ్; చంద్రప్రకాశ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్

**-కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నారు**

**-మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 45 డివిజన్ కార్పొరేటర్ అక్కి మాధవి ఈశ్వర్ గౌడ్**



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 08); తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన 6 గ్యారెంటీ లలో ఇప్పటికే రెండు అమల్లోకి వచ్చాయని, అదే విధంగా 200 యూనిట్లు లోపు విద్యుత్తు వినియోగించే వారికి మరొక హామీ అమలు చేస్తున్నామని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్ కార్పొరేటర్ అక్కి మాధవి ఈశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం నాడు ఆమె చేతుల మీదగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పథకానికి ప్రారంభోత్సవం చేయడం జరిగిందిని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ తమ ఆధార్ ప్రజా పాలనలో అప్లై చేసిన స్లిప్పును సిద్ధంగా పెట్టుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసమే పని చేస్తుందని అన్ని పథకాలను ప్రజలకు చేరేవేసి వారి సంక్షేమానికి ఫలాలు అందే విధంగా తాము ఎప్పుడూ పని చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని తెలిపారు. 45 వ డివిజన్ కాలనీవాసులకి కాంగ్రెస్ ఇచ్చిన సంక్షేమ పథకాలలో వివరాల కొరకు ఒకవేళ మీ ఇంటికి ఎవరు రాని ఎడల తక్షణమే వారికే అందుబాటులో ఉంటానని అక్కి మాధవి ఈశ్వర్ గౌడ్ హామీ ఇచ్చారు. ప్రతి కార్యకర్త సంక్షేమ పథకాలు పై చొరవ తీసుకొని ప్రజలకు అందేటట్లు కాంగ్రెస్ కార్యకర్తలు చూడాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధితులు విద్యుత్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పాలకూర్ల రాజుగౌడ్ ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 08): మాడ్గుల మండలం నాగిల్ల గ్రామానికి చెందిన పులికంటి బావయ్య గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ బుధవారం అర్ధరాత్రి మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు, మాజీ రైతుసమన్వయసమితి గ్రామాధ్యక్షులు పాలకూర్ల రాజుగౌడ్ స్థానిక నాయకులు, మాజీ వార్డుసభ్యులతో కలిసి గురువారం బావయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను పరామర్శించి రాజుగౌడ్ 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడి కుటుంబీకులను పరామర్శించినవారిలో తాజా మాజీ వార్డుసభ్యులు పులికంటి మహేష్, పాలకూర్ల వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షులు చాట్ల యాదయ్య, స్థానిక నాయకులు కలకొండ మల్లేష్, పులికంటి వెంకులు, వడ్డేమోని రాధాకృష్ణ, పల్లెటి చంద్రయ్య, పులికంటి యాదయ్య, కావలి జంగయ్య తదితరులున్నారు.

# వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్ద నుంచి ఓటు వేసుకునే అవకాశం



**మొదటిపేజీ తరువాయి...**

అలాగే, 80 సంవత్సరాలకు పైబడిన వయోవృద్ధులు, దివ్యాంగులలు ఎన్నికల షెడ్యూల్ ప్రకారం దరఖాస్తు చేసుకుంటే, వారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. మృతి చెందిన వారి పేర్లు ఓటర్ జాబితా నుండి తొలగించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరగా, ఎలక్షన్ కమీషన్ అఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారమే తొలగించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ సమాధానమిచ్చారు.

**ఈ.వీ.ఎం.ల పరిశీలించిన రాజకీయ పార్టీల ప్రతినిధులు:**

సమావేశం అనంతరం కలెక్టరేటులో నిర్వహిస్తున్న ఈ .వీ.ఎం.ల మొదటి



విడత పరిశీలన కార్యక్రమంలో భాగంగా, బ్యాలెట్ బాక్స్‌ల పని తీరును అదనపు కలెక్టర్‌తో కలిసి రాజకీయ పార్టీ ప్రతినిధులు కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్. వో హరిప్రియ, ఎలక్షన్ సెల్ సూపర్ఇంటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి, సి.పి.ఐ, బి.జె.పి, బి.ఎస్.పి, కాంగ్రెస్, పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నకల్ పుషప్స్‌లో వరల్డ్ రికార్డు

## సాధించిన చింతల కృష్ణారెడ్డి



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 08): నకల్ పుషప్స్ చింతల కృష్ణారెడ్డి ప్రపంచ రికార్డ్ సాధించారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం అంకుషాపూర్ కు చెందిన చింతల కృ ష్ణారెడ్డి నకల్ పుషప్స్ ఒక నిమిషంలో 133 నకల్ పుషప్స్ చేసి ప్రపంచ రికార్డ్ సాధించారు. వరల్డ్ వైడ్ బుక్ అఫ్ రికార్డ్ ప్రతినిధులు కృష్ణారెడ్డికి ప్రశంస పత్రంతో పాటు మెడల్ బహుకరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నిమిషంలో 133 నకల్ పుషప్స్ చేయడంతో ఈ గౌరవం దక్కిందని, త్వరలో గిన్నిస్ బుక్ లో స్థానం సంపాదిస్తానని ధీమా వ్యక్తం చేశారు. నిరంతరం సాధన చేయడం వల్లే ప్రపంచ రికార్డ్ స్థానం దక్కిందని తెలిపారు. కృష్ణారెడ్డికి ప్రపంచ రికార్డ్ రావడంతో అతని కుటుం బసభ్యులు, మిత్రులు అభినందించారు.

# చైర్మన్ చంద్రా రెడ్డిని కలసిన సత్యనారాయణ కాలనీ నూతన కమిటీ



**చంద్రా రెడ్డిని సన్మానించిన సత్యనారాయణ కాలనీ వాసులు.**

కీసర,మేజర్ న్యూస్:

నాగారం సత్యనారాయణ కాలని అసోసియేషన్ కొత్త అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి జనరల్ సెక్రెటరీ నాగరాజు తో పాటు మిగతా కమిటీ సభ్యులు నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఛైర్మన్ చంద్రా రెడ్డి కొత్త కమిటీ ఉత్సాహంగా పని చేయాలనీ తాను కాలనీకి అన్ని విధాలా అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.

# బీఆర్ఎస్‌కు బిగ్ షాక్!

మొదటి పేజి తరువాయి...

శుభపరిణామం రానే వచ్చింది. గురువారం సీఎం రేవంత్ రెడ్డి గారిని ఆయన నివాసంలో 'పట్నం' ఫ్యామిలీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీ, మాజీ మంత్రి పట్నం మహేంధర్ రెడ్డి గారు, హ్యాట్రిక్ జడ్పి చైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి గారు, యువ నాయకుడు పట్నం రినీష్ రెడ్డి కలిసి చర్చించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎంపీగా సునీతారెడ్డి గారు పోటీచేయాలని కాంగ్రెస్ అధిష్టానం సూచించింది. ఈ నెల 11లోపు పార్టీ లో చేరే అవకాశం ఉంది. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారు, మంత్రి దామోదర రాజనర్సింహ తదితరులు ఉన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు ఈవీఎంలు సిద్ధం

**మొదటిపేజీ తరువాయి...**

ఈ సందర్బంగా గురువారం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఓటర్ ముసాయిదా తుది జాబితాను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంటు ఎన్నికలకు ఈవీఎంల మొదటి స్థాయి పరిశీలన చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో 9,84,068 మంది ఓటర్లు ఉన్నారని ఇందులో 4,86, 109 మంది పురుషులు, 4,97,920 మంది స్త్రీ ఓటర్లతో పాటు 39 మంది ట్రాన్స్ జెండర్లు ఓటర్లుగా నమోదయ్యారని ఆయన తెలిపారు. పరిగి నియోజకవర్గంలో 2,66, 273 మంది ఓటర్లకు గాను 1,33,625 మంది పురుషులు, 1,32,639 మంది స్త్రీలు, 9 మంది ట్రాన్స్ జెండర్లు ఓటర్లు ఉన్నారన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో 2,31,679 మంది ఓటర్లు నమోదు కాగా 1,15,019 మంది పురుషులు, 1,16,647 మంది స్త్రీలు, 11 మంది ట్రాన్స్ జెండర్ ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. తాండూర్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,43,849 ఉండగా 1,18,228 మంది పురుషులు 1,25,614 మంది స్త్రీలు 7 గురు ట్రాన్స్ జెండర్లు ఉన్నారని తెలిపారు.అదేవిధంగా కొడంగల్ నియోజకవర్గం లో 2,42,267 మంది ఓటర్లలో 1,19,237 పురుష ఓటర్లు ఓటర్లు కాగా 1,23,020 మంది స్త్రీల ఓటర్లతో పాటుగా 10 మంది ట్రాన్స్ జెండర్‌ల ఓట్లు కలిగి ఉన్నట్లు ఆయన తెలిపారు. శాసనసభ ఎన్నికల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించిన విధంగానే పార్లమెంటు ఎన్నికల్లో కూడా తమ తోడ్పాటును అందించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్,తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం సేవా చేస్తున్న నాజిర్ అహమ్మద్‌కు జేజేలు

- సేవలో దిట్టగా పేరుపొందిన నా జీర్
- వైస్ చైర్మన్ దీప నర్సింహులు వెల్లడి



నజీర్‌ను సన్మనిస్తున్న దృశ్యం

**తాండూరు మేజర్‌న్యూస్(పిబ్రవరి 08):** తాండూరు కు చెందిన ఎస్. ఓ. ఎఫ్. అంబులెన్స్ సర్వీస్ నాజిర్ అహమ్మద్ సేవలు చేయడంలో ముందు ఉంటున్నారు ఆయన తాండూరు పట్టణంలో నీ ప్రభుత్వ ఆస్పత్రి దగ్గర ప్రతి రోజు అల్పాహారం పంపిణీ చేస్తున్నరు నిన్న గురువారంతో ఇప్పటివరకు రెండు వేల రోజులు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ అల్పాహారం ను ఆస్పత్రిలోని రోగులతో పాటు చుట్టూ పక్కల నుండి వచ్చే పేద వారు తీసుకుంటుంటారు ఇందులో భాగంగానే గురువారం నాడు తాండూరు మున్సిపల్ వైస్ చైర్మన్ దీప నర్సింహులు పాల్గొని పేదలకు అల్పాహారం పంపిణీ చేసి నజీర్ అహ్మద్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దీప నర్సింహులు మాట్లాడుతూ... జిల్లా ఆస్పత్రిలో కొన్ని ఏళ్ల నుండి నజీర్ అహ్మద్ అల్పాహారం పంపిణీ చేయడం అభినందనీయం అని ఆమె పేర్కొన్నారు. సేవ కార్యక్రమాలు చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ముక్తార్ నాజ్, కాల్వ రవి, రాజన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రుద్రారంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులకు సన్మానం



**పంచాయతీ కార్యదర్శిని సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ పి.వెంకటలక్ష్మి, గ్రామస్థులు**

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 8):

సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో గ్రామ అభివృద్ధిలో ఐదేళ్ల పాటు కలిసి పని చేసిన పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులను సన్మానించారు. గురువారం కొడంగల్ మండలంలోని రుద్రారంలో మాజీ సర్పంచ్ పట్లోళ్ల వెంకటలక్ష్మి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పట్లోళ్ల దామోదర్‌రెడ్డి పంచాయతీ కార్యదర్శి రాజశే ఖర్, వార్డు సభ్యులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కా ర్యక్ర మంలో పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఎంపీటీసీ పాపమ్మ, భవనమ్మ తండా, పాటిమీదిపల్లి మాజీ సర్పంచ్‌లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

## శానిటరి ఇన్స్పెక్టర్ వాణి కుమారి



ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి 08): ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని శానిటరీ ఇన్స్పెక్టర్ వాణి కుమారి కోరారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలో గురువారం కమిషనర్ వేమన్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో ఎస్‌విడివైన్స్‌లో పెద్ద ఎత్తున ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు కలిగి ఉండడంతో వైన్ నిర్వాహకులకు 2వేల రూపాయల జరిమాన విధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ నివారణ కార్యక్రమంలో భాగస్వాములై కదలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సాయి తేజ, సూపర్వైజర్లు గాంధారి అశోక్, నర్సింగ్, వినోద్ రెడ్డి, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫోటో 02: జరిమాన విధిస్తున్న శానిటరీ ఇన్స్పెక్టర్ వాణి కుమారి.

# శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూమిలో వేస్తున్న రోడ్డును ... వెంటనే నిలిపివేయాలి

## తహాశీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన ఆలయ చైర్మన్ మైసయ్య, ఈవో శ్రీనివాస్ రావు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08) : కేశవరం శ్రీ బాలాజీ వెంకటే శ్వర స్వామి దేవాలయ భూముల మధ్యలో నుండి వేస్తున్న రోడ్డును వెంటనే నిలిపి వేయాలని ఆల య చైర్మన్ మైసయ్య, ఈవో శ్రీనివాస్ రావులు మూడు చింతల పల్లి తహాశీల్దార్ వాణి రెడ్డికి వినతి పత్రం అందజేశారు. మూడు చింతలపల్లి మండలం, కేశవరం గ్రామంలో బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి సంబంధించిన భూము లు ఉన్నాయని, అట్టి భూముల్లో కొందరు అక్రమార్కులు ఆలయ భూముల మధ్యలో నుండి రోడ్డు వేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. రోడ్డు విషయా న్ని తెలుసుకున్న ఆలయ చైర్మన్ మైసయ్య, ఈవో శ్రీనివాస రావు, మాజీ వార్డ్ సభ్యులు శ్రీశైలం యాదవ్‌లు రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకున్నారు. తక్షణమే అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణాన్ని నిలిపి వేయాలని తహాశీల్దార్ వాణి రెడ్డిని కోరారు.

# కోరిన కోరికలు తీర్చే తల్లి గరిగుట్ట పెద్దమ్మ

## - ఈనెల 10నుండి జాతర మహోత్సవాలు ప్రారంభం - పెద్ద ఎత్తున పాల్గొననున్న భక్తులు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి08):అతి ప్రాచీనమైన మాదన్న గూడ గరిగుట్ట పెద్దమ్మతల్లి చరిత్ర ఎంతో గొప్పది.నగర శివారు ప్రాంతమైన జల్ పల్లి గ్రామం నుండి 5కిలోమీటర్ల దూరంలో దట్టమైన అటవీ ప్రాంతంగా ఉన్న మాదన్న గూడలో గరిగుట్ట పెద్దమ్మ తల్లి కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా భక్తులచే పూజలు అందుకుంటుంది.బాలాపూర్ మండలం, జల్ పల్లి మున్సిపాలిటీ, మాదన్నగూడ గరిగుట్టలో అతి పురాతన కాలంలో అక్కన్న మాదన్నలచే పూజలు అందుకున్న గరిగుట్ట పెద్దమ్మ తల్లి జాతర ఈనెల 10శనివారము ప్రారంభమై 12 సోమవారం వరకు, మూడు రోజులు అమ్మవారి కళ్యాణ మహోత్సవం,జాతర కొనసాగుతుందని కరణ్ కోట్ విఠల్ బాబా తెలియజేశారు. అమ్మవారికి ప్రతి అమావాస్య, పౌర్ణమి రోజులలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని అన్నారు.అలాగే అమ్మవారి జాతరను ప్రతి సంవత్సరము, గ్రామ పెద్దలు,అర్బన్ ఫారెస్ట్ అధికారుల సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహిస్తామన్నారు. అమ్మవారి ఆలయాన్ని రంగులతో తీర్చిదిద్ది,దారి గుండా చెట్లకు జాజును రుద్ది అందంగా అలంకరించారు.ఈ జాతర మహోత్సవానికి నగర శివారు ప్రాంతాల నుండే కాకుండా,గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున వస్తారని తెలిపారు.భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసర ప్రాంతాలలో మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశామని అన్నారు.10 శనివారం ఉదయం 4:30 గంటలకు అభిషేకము నిర్వహించి,సాయంత్రం 5:00గంటలకు పుట్ట బంగారము కమ్ముట,గంగా పూజ కార్యక్రమం,రాత్రి 9 గంటల నుండి ఒగ్గు వారిచే రెండు రాత్రులు పెద్దమ్మ తల్లి ఒగ్గుకథ చరిత్ర నిర్వహించనున్నారు.11న ఆదివారం ఉదయం 6:30 గంటలకు అమ్మవారి పుట్ట బంగారం తెచ్చుట, మధ్యాహ్నము 1:30గంటలకు అమ్మవారి తొట్టెల ఊరేగింపు, పోతరాజుల విన్యాసాలతో బోనాల ఊరేగింపు జరుగును. సాయంత్రం 4:గంటలకు వడి బియ్యాలు పోయుట,పటాలు వేయుట కార్యక్రమాలు నిర్వహించబడును.12న సోమవారం ఉదయం 11:00గంటలకు అమ్మవారి సదరు పటము,అమ్మవారి అగ్నిగుండములు తొక్కించుట, 1:20 నిమిషాలకు అమ్మవారి కళ్యాణం జరుగును. సాయంత్రం 4:00గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును.జాతర ముగిసిన వారానికి ఈనెల 18న ఆదివారం రోజున అమ్మవారికి మహా నైవేద్యము, పూజా కార్యక్రమం ఉంటుందన్నారు.పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు విఠల్ బాబా.

# పల్గుట్ట గ్రామ ప్రజలకు రుణపడి ఉంటా

**-గ్రామాభివృద్ధికి గ్రామస్థుల సహకారం ఎంతో ఉంది -మాజీ సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి**

**-పల్గుట్ట గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని సన్మానించిన గ్రామస్థులు**



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 8) : ఐదేళ్ల పదవికాలంలో గ్రామ ప్రజలు పంచాయతీ పాలకవర్గానికి ఎంతో సహకారం అందించారని పల్గుట్ట గ్రామ మాజీ సర్పంచ్ మల్గారి జనార్ధన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పల్గుట్ట గ్రామ పంచాయతీ పాలకవర్గంను గురువారం గ్రామ ప్రత్యేకాదికారి శిరీష, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, మండల కార్యదర్శులు రాంరెడ్డి, నర్సింలు, గ్రామ పెద్దలు, గ్రామస్థులందరు కలిసి మాజీసర్పంచ్ జనార్దన్‌రెడ్డి, ఉపసర్పంచ్ యాదమ్మరాములు, వార్డు సభ్యులు రాజేశ్వర్‌రెడ్డి, సుశీలమల్లయ్య, పావనిజంగయ్య, శ్రీకాంత్‌గౌడ్, లక్ష్మమ్మ, వెంకటరాంరెడ్డి, భీమయ్యలకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించి విజయవంతంగా ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ పాలకవర్గాన్ని శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ.... గత ఐదేళ్ల క్రితం పల్గుట్ట సర్పంచ్‌గా గెలిపించిన గ్రామ ప్రజలకు, వార్డు సభ్యులకు, యువకులు, మహిళలకు, ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని, ఏమిచ్చిన మీ రుణం తీర్చుకోలేనిదన్నారు. పల్గుట్ట గ్రామ ప్రజలకు జీవితాంతం అండగా ఉంటానని, నా సుదీర్ఘ రాజకీయ అనుభవంలో సర్పంచ్ పదవీకాలంలో గ్రామస్థులు, వార్డు సభ్యుల సహకారంతో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఐదేళ్ల పాటు గ్రామ సర్పంచ్‌గా నన్ను ఆదరించి గ్రామాభివృద్ధికి సహకరించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మెన్ బుచ్చిరెడ్డి, వైస్ చైర్మెన్ కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరేష్‌గౌడ్, మండల కార్యదర్శి నరసింహారెడ్డి, మల్గారి మనోహర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వాసుదేవ్‌రెడ్డి, బాల్‌రెడ్డి, పి.గోపాల్‌రెడ్డి, సుబ్రహ్మణ్యస్వామి, ఎస్.వెంకట్‌రెడ్డి, పి.మహేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, డి.శ్రీధర్‌రెడ్డి, మల్లారెడ్డి, శేఖర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, యూత్ కార్యదర్శి కార్తీక్‌రెడ్డి, కారోబార్ రాఘవేందర్, మాజీ కారోబార్ బందారురెడ్డి, గ్రామస్థులు, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మహేశ్వరం నియోజకవర్గం ఓటర్ల తుది జాబితా విడుదల





కందుకూరు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 08): లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా మహేశ్వరం నియోజకవర్గంలో సవరించిన ఓటర్ల తుది జాబితాను గురువారం ఆర్డీవో సూరజ్ కుమార్ విడుదల చేశారు.అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ....జనవరి 6,2024 డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా వెల్లడించిన నాటికి మహేశ్వరం నియోజకవర్గంలో 5 లక్షల52,085 ఓటర్లు, పురుషులు 2లక్షల83,763, మహిళా ఓటర్లు 2 లక్షల 68,257, ఇతరులు 65 ఉన్నారు. తుది జాబితా వెల్లడించే నాటికి 5 లక్షల 55,976 ఓటర్లు, పురుషులు 2 లక్షల 84,913, మహిళా ఓటర్లు 2 లక్షల 70,996, ఇతరులు 69 మంది ఉన్నారు. మొత్తం పోలింగ్ కేంద్రాలు 511 ఉన్నాయన్నారు. 18-19 సంవత్సరాలు నిండిన ఓటర్లు 12వేల 045 యువ ఓటర్లు, సీనియర్ సిటిజన్స్ 7 వేల 893, దివ్యాంగులు 8 వేల 501 ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు 2023 నాటికి నియోజకవర్గంలో 5 లక్షల 46,577 ఓటర్లు ఉన్నారు. పురుషులు 2 లక్షల 81,203,మహిళా ఓటర్లు 2 లక్షల 65,397 ఓటర్లు, ఇతరులు 67 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. గతంలో కంటే నియోజకవర్గంలో ఓటర్లు పెరిగినట్లు ఆర్డీవో వివరించారు. కార్యక్రమంలో రాజకీయ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేశంపేట్ ఎస్సైకి ఘనంగా సన్మానం

**యూత్ కాంగ్రెస్ నాయకులు**



కేశంపేట మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 8): కేశంపేట్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై కుప్పగిరి లింగం ని గురువారం యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి. అమేర్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో పూలమాలలతో సన్మానించి, పూల మొక్కని బహూకరించారు. ఈ సందర్భంగా ఎస్సై లింగం మాట్లాడుతూ... శాంతి భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. సన్మానించిన వారిలో యూత్ కాంగ్రెస్ నాయకులు అఖిల్ , అజహర్, సిరాజ్ , జాకీర్ , హరీష్ తదితరులు ఉన్నారు.

# స్వయం కృషితో ఎదగాలి చైర్మన్ అబ్దుల్లా సాది



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి08):స్వయంకృషితో ప్రతి ఒక్కరు ఎదగాలని అన్నారు జల్ పల్లి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా బిన్ అహ్మద్ సాది.గురువారం ఫాహీమ్ సాహెబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎఫ్ఆర్ఎస్ ఫార్మసీ అండ్ జనరల్ స్టోర్ ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.ఎవరో వస్తారని ఏదో చేస్తారని అనుకోకుండా స్వయంకృషితో ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపాధ్యక్షులు ఉమర్ ఖామ్, మాజీ ఉపసర్పంచ్ సయ్యద్ అహ్మద్, షఫీ ఖాన్, ఎజాస్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# చౌదర్‌పాల్లిలో పరిసరాల పరిశుభ్రతను పాటించండి

**పిచ్చి మొక్కలను తొలగించాలి : ఎంపీడీవో విజయలక్ష్మి**



యాచారం మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 08): మండల పరిధిలో చౌదర్పల్లిలో పారిశుద్ధం కార్యక్రమాన్ని స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం అనంతరం మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆమె సిబ్బందికి సూచనలు ఇచ్చారు. పిచ్చి మొక్కలు లేకుండా తొలగించాలన్నారు. డ్రైనేజీ సమస్య లేకుండా చూడాలని.. మురికి కాలువలు పూడిక తీయించి శుభ్రం చేయించి అందులో నీరు నిలువ ఉండకుండా మురికినీటిని సాఫీగా పోయేటట్లు చూసుకోవాలని సిబ్బందికి వివరించారు. ఉపాధి హామీ పథకం ద్వారా పనులను పరిశీలించారు. రైతులు భూములను భూ చదునుగా చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ. అధికారులు. గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ కోటిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎస్ఐలు


ఎస్పీ కోటిరెడ్డికి బోకే అందజేస్తున్న కరణ్‌కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి.


చన్గోముల్ ఎస్ఐ మధుసూధన్ రెడ్డి.


పెద్దేముల్ ఎస్ఐ గిరి.


మొమిన్‌పేట్ ఎస్ఐ అరవింద్.


ధారూర్ ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్.


బషీరాబాద్ ఎస్ఐ రమేష్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి08): వికారాబాద్ జిల్లా కరణ్‌కోట్,చన్గోముల్, పెద్దేముల్, మొమిన్‌పేట్, ధారూర్, బషీరాబాద్ నూతన ఎస్ఐలుగా బాధ్యతలు చేపట్టిన పి.విఠల్ రెడ్డి,ఎస్. మధుసూధన్ రెడ్డి,కె.గిరి, అరవింద్,వేణుగోపాల్ గౌడ్,రమేష్‌లు గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ నంద్యాల కోటిరెడ్డిని తన చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి బోకేలు అందజేశారు.

# నిరుద్యోగులకు వర్క్‌షాప్..


వర్క్‌షాప్‌లో పాల్గొన్న నిరుద్యోగులు.

వికారాబాద్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి08) : తెలంగాణ రాష్ట్ర ఉపాధి, శిక్షణ డైరెక్టరేట్, సంకల్ప్ స్కిల్ డెవలప్మెంట్, ఎపి ప్రొడక్టివిటీ కౌన్సిల్ అధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని స్వాగత్ హోటల్ లో నిరుద్యోగ యువత కోసం ఒక్కరోజు వర్క్ షాప్ నిర్వహించారు. స్వయం ఉపాధి, వేతన ఉపాధి, మహిళలు, యువతకు గల అవకాశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా ఉపాధి కల్పన అధికారి షేక్ అబ్దుల్ సుభాన్, ఐటిఐ ప్రిన్సిపాల్ నరేంద్ర బాబు, ట్రైనర్లు వెంకటేష్, శ్రీధర్, ఏపీసీసీ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ దుర్గా రెడ్డి, కన్సల్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో 89 యువతి, యువకులు పాల్గొన్నారు వారికి ఈ సందర్భంగా సర్టిఫికేట్లు మరియు కిట్లు అందజేయడం జరిగిందన్నారు.

# రైతులతో ఆర్‌డీవో, 'కడా' ప్రత్యేకాధికారి సమావేశం


అప్పాయిపల్లి సర్వే నెం.19 రైతులతో మాట్లాడుతున్న ఆర్‌డీవో, కడా ప్రత్యేకాధికారి

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 8): కొడంగల్ అభివృద్ధిలో భాగంగా మెడికల్, నర్సింగ్ కళాశాలలు, సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి నిర్మాణానికి ప్రభుత్వం చేపడుతున్న భూ సేకరణలో భాగంగా కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లి గ్రామంలోని సర్వే నెం.19 అసైన్డ్ రైతులతో ఆర్‌డీవో శ్రీనివాస్, కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ ప్రత్యేకాధికారి కే.వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ బీ.విజయ్ కుమార్ సమావేశం నిర్వహించారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రైతులతో వారు భూ సేకరణ గురించి చర్చించారు. కొడంగల్ అభివృద్ధిలో భాగంగా మెడికల్, నర్సింగ్ కళాశాలలు, సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి నిర్మాణం కోసం రైతులు సహకరించాలన్నారు. భూములు కోల్పోయే రైతులకు ఇంటికో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇదీలా ఉండగా రైతులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా భూములను సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న తమకు అన్యాయం చేయరాదని, తమ భూముల జోలికి రావోద్దని అధికారులకు వినతి పత్రాలు అందించినట్లు తెలిపారు. ఆ భూములపై 47 కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని, ప్రభుత్వం చేపట్టిన భూ సేకరణలో ఎక్కడా తమ భూములు కోల్పోతామోనని ఆందోళన చెందుతున్నామని వాపోయారు. సమావేశంలో డిప్యూటి తహసీల్దార్ సురేశ్‌కుమార్, ఆర్ఐ శృతి, సాయిరెడ్డి, రైతులు ఎరన్‌పల్లి శ్రీనివాస్, పకీరప్ప, మోతిబాయి, రుక్మిణి, వెంకటయ్య, అమృతప్ప, మల్లప్ప, అగ్గనూర్ మల్లప్ప, జంగం అంజయ్య, బసప్ప, గ్రామ పెద్దలు బాల్‌రాజ్, దేశబాయి బాల్‌రాజ్, రమేశ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# అయినాపూర్ గ్రామాన్ని అభివృద్ధి చేయండి

- ముదిరాజ్ జాతీయ దోమ మండల అధ్యక్షులు గోవర్ధన్



దోమ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08): దోమ మండల పరిధిలోని అయినాపూర్ గ్రామం అనేక సమస్యలతో ముడిపడి ఉందని ముదిరాజ్ జాతీయ దోమ మండల అధ్యక్షులు మేకల గోవర్ధన్ అన్నారు. గ్రామానికి సంబంధించిన రోడ్లు గ్రామపంచాయతీ నుంచి తీర్మానం చేసిన బడ్జెట్ లేక పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. గతంలో సీసీ రోడ్డుపై ఉన్న బెడ్డును తొలగించి కొత్తగా వేస్తామని తీర్మానం చేసి ఇప్పటివరకు ఆ పనులు పూర్తి కాలేదని ఆవేధన వ్యక్తం చేశారు. గ్రామానికి స్పెషల్ ఆఫీసర్గా ఎంపికైన అదేవిధంగా పంచాయతీ కార్యదర్శి ఇప్పుడైనాఉన్న నిధులతోనీ పనులు పూర్తి చేయించాలని కోరారు.

# వ్యాపారం మీరే చేస్తారా... మాకొద్దా...

- సామాన్యులపై ఫైర్ అవుతున్న దోమ తహసీల్దార్ ఎస్.పురుషోత్తం
- తహసిల్దార్‌పై చర్యలు తీసుకోవాలి : రైతు సంజీవ్‌కుమార్



దోమ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08): బిజినెస్ వ్యాపారం మీరే చేస్తారా మేము చేయొద్దా అని దోమ మండల తహసీల్దార్ ఎస్. పురుషోత్తం దోమ మండల పరిధిలోని దొంగ ఎంకే పల్లి రైతు సంజీవ్ కుమార్ తో అన్న మాటలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. వివరాల లోకి వెళితే దోమ మండల పరిధిలోని దొంగ ఎంకెపల్లి గ్రామానికి చెందిన రైతు తలారీ లక్ష్మయ్య గత సంవత్సరం సెప్టెంబర్ మాసంలో దురదృష్ట వషాత్తు మరణించాడు. తన తండ్రి పేరిట గల 36గుంటల భూమిని తల్లి పేరిట విరాసత్ చేయాలని జనవరి చివర్లో మీసేవలో దరఖాస్తు చేసుకోగా ఫిబ్రవరి 7 వ తారీకు రిజిస్ట్రేషన్ తేదీ వచ్చింది. అట్టి తేదీలో కార్యాలయంలో ఎవరు లేకపోవడంతో వేనుదిరిగారు. మరల 8వ తేదీ నాడు వారు రిజిస్ట్రేషన్ నిమిత్తమై వస్తే ఆర్ఐ పంచానామా నివేదిక రాలేదని తహసీల్దార్ బదులిచ్చాడు. అదేవిదంగా రెండవ తేదీ నాడు రిజిస్ట్రేషన్ చేసి మూడవ తేదీ నాడు ప్రొసీడింగ్ లు ఇవ్వడం ఎంత వరకు సమంజసం అని సంజీవ్ కుమార్ మండి పడ్డారు.ఇదేం పద్ధతి అని అడగగా బిజినెస్ మీరే చేసుకుంటారా అంటూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడని, నిరీక్షణకు కూడా ఒక హద్దు ఉంటుందని వాపోయారు. ఉన్నత అధికారులు వెంటనే స్పందించి ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్న సంభందిత అధికారిపై చర్యలు తీసుకోని మండల ప్రజలకు తగిన న్యాయం చేయాలని సంజీవ్ కుమార్ పేర్కొన్నారు.

## తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

# జూటకోరు మాటలు మానుకోవాలి

- రోహిత్ రెడ్డిపై మండిపడ్డ కాంగ్రెస్ నేతలు



మీడియా సమావేశంలో మాట్లాడుతూన్న కాంగ్రెస్ నేతలు.

తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08): తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి జూటకోరు మాటలు మానుకోవాలని లేనిపోనివి చెప్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కాంగ్రెస్ పార్టీ నేతలు పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని ప్రజాభవన్‌లో గురువారం నాడు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మురలీకృష్ణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ధారసింగ్, సొసైటీ ఛైర్మెన్ రవిగౌడ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ఎన్నో నిధులు తెచ్చానని చెప్పుకోవడం పూర్తిగా అవాస్తవమని వారు పేర్కొన్నారు. ఆయన ఎలాంటి కొత్త నిధులు తేలేదనో గతంలో మంజూరైన వాటినే తాను మంజూరు చేసుకొచ్చానని ప్రకటనలు చేస్తున్నాడని వారు మండి పడ్డారు.తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి జోలికి వస్తే సహించేది లేదని వారు పేర్కొన్నారు. రోహిత్ రెడ్డి ఐదేళ్ల పాటు తన స్వార్థం కోసమే పని చేసుకున్నాడని, అభివృద్ధి పై ఎలాంటి దృష్టి పెట్టలేదని వారు పేర్కొన్నారు.రోహిత్ రెడ్డి తీరు నచ్చకనే ప్రజలు ఓడించారని వారు అన్నారు.నిధులు లేకుండా జీవో లు తెచ్చారని, వాటితోని ఎలాంటి లాభం లేదని, వాటిని నమ్ముకొని పనిచేసిన వారు ఇప్పుడు రోడ్లపై పడ్డారని వారు అన్నారు.ఫేక్ జీవో లను నిరూపిస్తామని రోహిత్ రెడ్డి చర్చకు సిద్ధమా అని వారు ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు జనార్ధన్ రెడ్డి, వడ్డే శ్రీనివాస్ నాగప్ప ,గోపాల్ రెడ్డి,బోయ రవి,వెంకన్న గౌడ్,బతుల వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 8): బొంరాస్‌పేట్ మండలంలోని 59 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను గురువారం ఎంపీడీవో కార్యాలయంలో కడా ప్రత్యేకాధికారి కే.వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులు ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహసీల్దార్ రవి, పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాములు గౌడ్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అంజిల్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు రాజేశ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ నర్సిములు నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ దేశ్యానాయక్, బాల్‌రాజ్‌గౌడ్, మల్లేశ్, రాములు, మాజీ సర్పంచ్ కాశప్ప తదితరులు పాల్గొన్నారు.



# ఇప్పుడైనా మాగ్రామాన్ని పట్టించుకోండి

- మేకల బాబయ్య





దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 08): గత కొంత కాలంలో అయినాపూర్ లో సర్పంచులు అధికారంలో ఉన్నప్పుడులో మెయిన్ రోడ్డు సమస్య గురించి తీసుకోవడం జరిగింది. బడ్జెట్ లేకపోవడంతో పని చేసిన బిల్లు రాకపోవడంతో సర్పంచులు వెనుకంజ వేయడంతో అక్కడే ఆగిపోయాడు. ఇప్పుడు ఎమ్మెల్యే నిధులతో 8వార్డ్‌లో ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేయాలని కోరారు.

# ఇండ్లు కేటాయిస్తారా.. లేదా..?



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08) : తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నిరుపేదల కోసం వేల కోట్లు ఖర్చు పెట్టి నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను ప్రారంభించేది ఎప్పుడని మండలంలోని లబ్దిదారులు వాపోతున్నారు. ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకొని గత కొన్ని సంవత్సరాలుగా ఆశగా చూస్తున్న పేదలకు ఎన్నికల ముందు ఇండ్లు అందినట్టే అనిపించినా, నేటికి ఆ ఆశ నెరవేరలేదు. ఇప్పుడు ఇక్కడి పిరిస్థితి చూస్తుంటే ఉన్న ఆశలు కూడా ఆవిరై పోతున్నాయి. కాగా ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న నిరుపేదలను బీఆర్ఎస్ ప్రభుత్వం దగా చేసిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అసెంబ్లీలో ఓట్లు దండుకుందనే అపవాద మూటకట్టుకున్నది. మండలంలోని లింగంపల్లి గేటు వద్ద 96 డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను కట్టించారు. కానీ అప్పటి ప్రభుత్వం వాటిని నిరుపేదలను గుర్తించి ప్రారంభించలేకపోయింది. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కిటికీలు, డోర్లు లేక ఆకతాయిలకు అడ్డాలుగా మారాయి. ప్రభుత్వాలు ప్రజల నుంచి పన్నులు వసూల్ చేసి లక్షల కొద్ది రూపాయలతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తున్నారు. కానీ వాటిని ప్రారంభించలేకపోతున్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వాలు వాటిని పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు. ఒక ప్రభుత్వం కట్టిస్తే ఇంకొక ప్రభుత్వం వాటిని పక్కన పెడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ విధంగా జరగకుండా నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అసలైన నిరుపేదలను గుర్తించి వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

- **ఆందోళనలో డబుల్ బెడ్‌రూం లబ్దిదారులు**
- **2023లో లబ్దిదారులను ఎంపిక చేసిన అధికారులు**
- **నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు**
- **నిరుపేదలకే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలి**

### డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే ప్రారంభించాలి

–మాదరమోని గణేష్, సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి, నోముల.



గత ప్రభుత్వం నిరుపేద కుటుంబాల కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలి. అసలైన నిరుపేదలను గుర్తించి పంపిణీ చేయాలి. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయని యెడల ఆకతాయిలకు అడ్డాలుగా మారే ప్రమాదం ఉంది.

### నిరుపేదలను గుర్తించి అందజేయాలి

– శబాణ, లింగంపల్లి వాస్తవ్యులు.



గత ప్రభుత్వం వేలకోట్లతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి నిరుపేదలను గుర్తించి పంపిణీ చేయడం లేదు. కిటికీలు, తలుపులు ఊడి పోతున్నాయి. వాటికి రక్షణ లేక ఆకతాయిలకు అడ్డాలుగా మారాయి. మందుబాబులకు అడ్డాలుగా మారి ఇండ్లు శిథిలావస్థకు చేరే ప్రమాదం ఉంది. వెంటనే వాటిని ప్రారంభించి నిరుపేదలకు అందించాలి.

## దేవరంపల్లిలో గావ్ ఛలో అభియాన్



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 8) : భారతీయ జనతా పార్టీ చేపట్టిన గావ్ ఛలో కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని దేవరంపల్లి గ్రామంలో యువమోర్చా ప్రధాన కార్యదర్శి మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పర్యటించి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు గ్రామ ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రధాని నరేంద్రమోడీ పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, గ్రామస్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్నాయో లేదో తెలుసుకుంటున్నామన్నారు. ప్రధాని నరేంద్రమోడీ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో మండల దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి ప్రకాష్, కాసుల ఆనంద్‌గౌడ్, త్రినేత్ర, దేవరంపల్లి బూత్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, బూత్ కమిటీ సభ్యులు, బీజేపీ నాయకులు తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ కృష్ణా జలాల గురించి మాట్లాడే అర్హత కోల్పోయింది

★జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 08) కృష్ణా జలాల నీటి హక్కులపై కేఆర్ఎంబీకి కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగిస్తూ తెలంగాణ ప్రజలకు నష్టం కలిగిస్తు న్నారనంటూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మొసలి కన్నీరు కారకంవడం లాంటిదే అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండు రంగారెడ్డి పేర్కొన్నారు. గురువారం కప్పాటి పత్రిక ప్రకటనలో తెలుపుతూ... కష్ణా జలాల గురించి మాట్లాడే నైతిక అర్హత కోల్పోయిన బీఆర్ఎస్ నాయకులు పది సంవత్సరాలు అధికారం మత్తులో జోగి గోదావరి జలాల ప్రాజెక్టల నిర్మాణంలో పరధానంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో కేసీఆర్, హరీష్ రావుల అవినీతి బట్టబయలై జైలు వెళ్ళే పరిస్థితి ఏర్పడింది కాబట్టి ప్రజలను పక్కతోవ పట్టించేందుకు, కృష్ణా జలాలపై కృతిమ హంగామ సృష్టిస్తున్నారని ఆరోపించారు. కృష్ణా జలాలలో నాణ్యమైన వాటా విఘయంలో కేంద్రం వివక్షత బీఆర్ఎస్ నిర్లక్షం వైఖరి అన్నా. దగాపడ్డ తెలంగాణ 2014 విభజన హామీల మేరకైనా కృష్ణా జలాల న్యాయమైనా వాటా ఇవ్వకుండా కేంద్రం తన గుత్తాధిపత్యంతో గెజిట్ విడుదల చేస్తే కేసీఆర్ మౌనంగా ఉన్నారని పాండురంగారెడ్డి ఆరోపించారు. ప్రజా సంఘాలు , మేదావులు ఆందోళన చేసిన బీఆర్ఎస్ పెడచెవిన పెట్టిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఇటు మహారాష్ట్రల చెలిమితో వ్యక్తిగత ప్రయోజనాలను బీఆర్ఎస్ పణంగా పెట్టిందన్నారు. తొమ్మిదన్నర సంవత్సరాలలో అధికారం వెలగబెట్టి లోక్‌సభ ఎన్నికల ముందు బీఆర్ఎస్‌పై ప్రజా వ్యతిరేకతను గ్రహించి ప్రజల దృష్టి మరల్చడానికే ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మెడికల్ కళాశాలకు శంకుస్థాపన చేశారు తప్ప, కందుకూరు మండల అభివృద్ధి లేదని, హైద్రాబాద్ నగరానికి అతిసమీపంలో ఉన్న మండలం ఎందుకు వెనుకబడిందో తెలపాలని కప్పాటి అన్నారు.

## క్రషర్ మిషన్ల యాజమాన్యాలు నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవు

**ఇబ్రహీంపట్నం ఆర్టీవో రఘునందన్ గౌడ్**



తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08),క్రషర్ మిషన్ల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండ, అధిక లోడ్లతో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఇబ్రహీంపట్నం ఆర్టీవో రఘునందన్‌గౌడ్ హెచ్చరించారు. వచ్చిన పిర్యాధుల్లో అధిక లోడ్లు, దుమ్ము, దూళితో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు అధికంగా ఫిర్యాదులు వస్తున్నట్లు ఆయన తెలిపారు. క్రషర్ మిషన్ల యాజమాన్యాలకు గతంలోనే సెక్షన్ 199కింద నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. క్రషర్ యాజమాన్యాలను గతం నుంచి హెచ్చరిస్తున్నా పద్ధతి మార్చుకోవడంలేదని, అధిక లోడ్లతో వాహనాధారులను, పాదాచారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు మండిపడ్డారు. ఇకపై అధిక లోడ్‌తో వాహనాలు పట్టుబడితే వెంటనే సీజ్ చేసి, కఠినంగా వ్యవహరిస్తామన్నారు. అలాగే ప్రజల సౌకర్యార్థం మన్నెగూడలో అధునాతన సౌకర్యాలతో ఆర్టీఏ ఆఫీసు భవనాన్ని నిర్మించుకున్నట్లు తెలిపారు. వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. భవన ప్రాంగణంలో మంచినీటి ఆర్వో ప్లాంట్, టాయిలెట్స్ నిర్మించేందుకు దాతలు ముందుకొచ్చినట్లు తెలిపారు. ఆర్టీఏ ఆఫీసుకు వచ్చే వినియోగదారులకు మంచి సేవలు అందించడమే తమ లక్ష్యమని రఘునందన్‌గౌడ్ అన్నారు.

## అపరిచిత కాల్స్ నమ్మొద్దు...

మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 8): మణికొండ మున్సిపల్‌లోని ట్రేడ్ లైసెన్స్ కొరకు అపరిచత వ్యక్తుల నుంచి కొంత మందికి పోన్ కాల్స్ చేసి బెదిరించి మున్సిపల్ ట్రేడ్ లైసెన్స్ తీసుకొవాలి అని ఇబ్బంది పెట్టి పైసలు వసూలు చేస్తున్నారని మున్సిపల్ కమిషనర్ పాల్గుణ కుమార్‌అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు ఎవరిని నమ్మోద్దని మీకు ట్రేడ్ లైసెన్సు అవసరం ఉంటే దయచేసి ఆన్‌లైన్ లో ధరఖాస్తు చేసుకొవాలని అన్నారు. మున్సిపల్ కార్యాలయం నందు ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ సంపత్ 9949157957ని ఇతర వివరాల కోసం సంప్రదించాలని అన్నారు.

## యాచారం సీఐగా శంకర్ కుమార్ బాధ్యతల స్వీకరణ

### సీఐ సైదయ్యను అబ్దుల్లాపూర్‌మెట్‌కు బదిలీ




యాచారం మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 08): యాచారం సీఐ ఎన్ శంకర్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన సెంట్రల్ క్రైమ్ స్టేషన్ భువనగిరి నుండి యాచారం పోలీస్ స్టేషన్ కి రాచకొండ కమిషనరేట్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న సిఐ ఎస్ సైదయ్యను అబ్దుల్లాపూర్మెట్ కు బదిలీ చేశారు.నూతన సిఐ మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో రాజీ లేకుండా లేకుండా పని చేస్తాను అన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృాఎష్టి సారిస్తామని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన సిఐని . ఎస్సైలు వెంకటరమణ. గోపాల్ నాయక్ సిబ్బంది అభినందనలు తెలిపారు.



కందుకూరు సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మక్బుల్ జానిని గురువారం ఎమ్మార్‌పీఎస్ నాయకులు మర్యాపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్ద నర్సింహ, కొమ్మగళ్ళ అశోక్, నర్సింహ, గూడూరు భాస్కర్, మల్లేష్‌లు ఉన్నారు.

మేజర్‌న్యూస్, కందుకూరు

## గరిగుట్ట పెద్దమ్మ తల్లి జాతరను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తాం

**మాజీ ఎంపిటిసి దూడల శ్రీనివాస్ గౌడ్**



గరిగుట్ట పెద్దమ్మ తల్లి ఆలయం అతి పురాతనమైనది. ప్రాచీన కాలంలో అక్కన్న మాదన్నలు అమ్మవారి ఆలయాన్ని నిర్మించి పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం పెద్దమ్మతల్లి జాతరను గ్రామ పెద్దలు,అర్బన్ ఫారెస్ట్ అధికారుల సహకారంతో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నాం. జాతర సమయంలో ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతున్నాం. అమ్మవారి ఆలయానికి తీరొక్క రంగులు వేయించి, అటవిలో ఉన్న చెట్లకు రంగులు వేసి అందంగా తీర్చిదిద్దాము.

# గోశాల సంపూర్ణ ఆయుర్వేదాలయంపై చర్యలు తీసుకోవాలి

**డిఎంహెచ్ఓకు ఘట్‌కేసర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదు**



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 08):ఎలాంటి అనుమతులు లేకుండా నడుపుతున్న నాటు వైద్యం– గోశాల సంపూర్ణ ఆయుర్వేదాలయంపై చర్యలు తీసుకోవాలని ఘట్‌కేసర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్ గురువారం మేడ్చల్ జిల్లా వైద్యాధికారికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మున్సిపల్ కౌన్సిలర్లు బండారి ఆంజనేయులు గౌడ్, చందుపట్ల వెంకటరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు షౌకత్ తదితరులతో కలెక్టరేట్‌లో వైద్యాధికారిని కలిసి అక్రమంగా నడుపుతున్న సదరు కేంద్రంపై లికిత పూర్వక ఫిర్యాదు చేశారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కేంద్రం మాధవరెడ్డి బ్రిడ్జి సమీపంలో ఎలాంటి అనుమతులు లేని అక్రమ నిర్మాణంలో మున్సిపాలిటీ నుండి వృత్తి, వ్యాపార లైసెన్సు పొందకుండా నాటు వైద్య కేంద్రం– గోశాల సంపూర్ణ ఆయుర్వేదాలయం నిర్వహిస్తున్నారని ఫిర్యాదులో తెలిపారు. జిల్లా కలెక్టర్– ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి తీసుకోకుండా నాటు వైద్యం పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడు తున్నారని, రోగుల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని, వెంటనే విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు లో కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బర్ల హరిశంకర్ ముదిరాజ్, మాజీ ఎంపిటిసి చిలుగూరి గోపాల్ రెడ్డి, జిల్లా మైనార్టీ నాయకులు ఎండి. సిరాజ్ ఉన్నారు.

# మెడిసిటీ హాస్పటల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08) : మెడిసిటీ హాస్పటల్ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గురువారం మూడుచింతలపల్లి మండలం అద్రాస్ పల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. డాక్టర్లు వివరిం చి న ప్రకారం గ్రామస్తులకు వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షల తో పాటు, చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్ర ణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపి రితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో మాజీ సర్పంచ్ బోయిని లలిత – నర్సిహులు, పంచాయతీ సెక్రటరీ ఉష, కారోబార్ విజయ్ కుమార్, ప్రజలు పాల్గొనడము జరిగింది. ఈ వైద్య శిబిరంలో 125 మందికి షుగర్, బీపీ, టెస్టులు చేయడం జరిగినది, ఆపరేషన్ అవసరము ఉన్న వాళ్ళ 31 మందిని రిపర్ రాయడం జరిగింది.

వీరిని మెడిసిటీ హాస్పిటల్‌కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేయడం జరుగుతుం ది. ఈ వైద్య శిభిర కార్యక్రమంలో డాక్టర్లు ఓమర్, అపూర్వ, శ్రీయ, కుషులు, మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, నాగార్జున, సత్యనారాయణ, అఖిలలు పాల్గొనడం జరిగింది.



# మెయింటెనెన్స్ చేయకుండ డబ్బులు వసూలు చేస్తే చర్యలు తప్పవ్

**మున్సిపల్ కౌన్సిలర్ చింతల రాజశేఖర్ హెచ్చరిక**



ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి 08) : మెయింటనెన్సు డబ్బులు వసూలు చేయడంపై ఉన్న శ్రద్ధ కాలనీ అభివృద్ధిపై ఎందుకు లేదని పోచారం మున్సిపల్ కౌన్సిలర్ చింతల రాజశేఖర్ ఎల్ఐజీ సొసైటీ కార్యదర్శి రామాంజనేయులుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోచారం మున్సిపల్ పరిధిలోని ఎల్ఐజి కాలనీని గురువారం ఆయన సందర్శించి పరిసరాలను పరిశీలిం చారు. ఆ యా బ్లాకులలో పేరుకుపోయిన చిత్తాచెదారంతో పాటు మురుగునీటి ప్రవాహంపై సొసైటీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ప్లాటు నుండి నెలకు మెయింటెనెన్స్ పేరుతో వేలు వసూలు చేయడం తప్ప అభివృద్ధిపై ఎందుకు శ్రద్ధ లేదని ప్రశ్నించారు. వీధుల పరిశుభ్రతతో పాటు వీధి దీపాల నిర్వహణపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నానని ఈ సందర్భంగా తెలిపారు. సొసైటీ పేరుతో డబ్బులను కాజేసి అభివృద్ధిపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సొసైటీ పేరుతో డబ్బులు వసూలు చేసి పరిశుభ్రతను పాటించటం తో పాటు, నిర్వహణపై నిర్లక్ష్యం చేస్తున్న సొసిటీ కార్యవర్గం సబ్యులపై తిరుగుబాటు అవసరమని చెప్పారు. సొసైటీ నాయకులు రామాంజనేయులు, అసోసియేషన్ అధ్యక్షుడు అర్జున్, స్థానికులు పాల్గొన్నారు.

# వార్డులో పూర్తి స్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

**- కౌన్సిలర్ చింతల రాజశేఖర్**

ఘట్ కేసరి రూరల్, మేజరన్యూస్ (ఫిబ్రవరి 08) : వార్డులో పూర్తి స్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నానని కౌన్సిలర్ చింతల రాజశేఖర్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ 3వ వార్డు పరిధి అన్నోజిగూడ ఎల్ఐజీ కాలనీలో మున్సిపాలిటీ నిధులు దాదాపు 10లక్షలతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రాజశేఖర్ మాట్లాడుతూ నిత్యం వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలిపారు. కాలనీలో మౌలిక సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ సభ్యులు చర్యలు తీసుకోవాలని, ఇంటి పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యం వస్తుందని, ఆదిశగా అసోసియేషన్ కృషి



చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వాణి కుమారి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అర్జున్ యాదవ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గర్భాశయ క్యాన్సర్ టీకాకు కేంద్ర బడ్జెట్ ప్రోత్సాహం

**- అపోలో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతా రెడ్డి**

హైదరాబాద్, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో గర్భాశయ క్యాన్సర్ టీకా ఆవశ్యకతను గుర్తించడం అభినందించదగ్గ విషయమని అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి తెలిపారు. గర్భాశయ క్యాన్సర్ అనేది మహిళలకు తీవ్రమైన సమస్య అన్నారు. ఇది అధిక మరణాలకు, వ్యాధులకు దారితీస్తుందన్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణలో ఈ చర్య పురోగతిని సూచిస్తుందన్నారు. తల్లి ఆరోగ్యానికి సమాన ప్రాముఖ్యత ఉందన్నారు. దానిని నిర్లక్ష్యం చేయకూడదన్నారు. గర్భాశయ క్యాన్సర్‌కు వ్యతిరేకంగా 9 నుంచి 14 ఏళ్ల బాలికలకు టీకాలు వేయడాన్ని బడ్జెట్ ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇది కచ్చితంగా బాలికలకు సకాలంలో టీకాలు వేయడానికి, గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడానికి ప్రేరేపిస్తుందని చెప్పారు. మావంతుగా స్త్రీ శ్రేయస్సును దృాఎష్టిలో పెట్టుకొని వివిధ కార్యక్రమాల ద్వారా గర్భాశయ క్యాన్సర్ టీకాపై అవగాహన పెంచడానికి ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్లో తప్పనిసరిగా బూస్ట్ ఉంటుందన్నారు. గతంలో అవగాహన లేకపోవడంతో టీకాలు వేసుకోలేదన్నారు. గత బడ్జెట్ తో పోలిస్తే ఈ బడ్జెట్ లో ఆరోగ్య రంగంలో 12.59 శాతం పెరుగుదల ఉందన్నారు.

## సాహితీవేత్త గోవిందరాజు రామకృష్ణారావు కన్నుమూత

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ప్రముఖ రచయిత, నాటక కర్త, అనువాదకులు గోవిందరాజు రామకృాఎష్ణారావు గురువారం హైదరాబాదులో కన్నుమూశారు. ఆయన వయసు 95 సంవత్సరాలు. కృాఎష్ణాజిల్లా కాజా లో 1929 సంవత్సరంలో జన్మించిన రామకృాఎష్ణారావు 1950 సంవత్సరంలో మద్రాస్ లో అనువాదకునిగా ఔద్యోగిక జీవితం ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో అధికార భాషా సంఘం కార్యదర్శిగా, అనువాద శాఖ సంచాలకునిగా సేవలందించారు. 1981 సంవత్సరంలో మహాకవి డాక్టర్ సి.నారాయణరెడ్డి అధికార భాషా సంఘం అధ్యక్షులుగా పదవీ స్వీకారం చేసింది మొదలు సినారే సార్వత్రిక విశ్వవిద్యాలయం, తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృాఎతిక మండలి అధ్యక్షులుగా, రాజ్యసభ సభ్యులుగా, తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షునిగా ఏ హోదాలో సేవలు అందించినా గోవిందరాజు రామకృాఎష్ణారావు ప్రత్యేక అధికారిగా సినారె వెంట ఉన్నారు. కథలు, నవలలు, నాటకాలు, బాలసాహిత్య రచనలు, అనువాద రచనలు వెలువరించారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. సతీమణి ఈమధ్యనే మరణించారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు అంబర్ పేట స్మశాన వాటికలో అంత్యక్రియలు జరుగుతాయని కుమారుడు రామారావు తెలిపారు.గోవిందరాజు రామకృాఎష్ణారావు మరణం పట్ల తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య ప్రగాఢ సంతాపం తెలిపారు. డా. సి.నారాయణరెడ్డి పరిషత్ అధ్యక్షులుగా సేవలందించిన కాలంలో రామకృాఎష్ణారావు కార్యక్రమ సలహాదారుగా చేసిన కృాఎషి ఎన్న దగిందని అన్నారు. డాక్టర్ సి నారాయణ రెడ్డి కుటుంబం కూడా సంతాపం తెలిపింది.

## నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా :బండి రమేష్

కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం అభివృాఎద్ధికి నిరంతరం కృాఎషి చేస్తారని స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ తెలిపారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలు, కాలనీలో సమస్యలపై రాత పూర్వకంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి రమేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ స్పందిస్తూ సమస్యలపై వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి సంబంధిత మంత్రుల సహాయంతో సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళ జనరల్ సెక్రటరీ పుష్పారెడ్డి, ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, సీనియర్ నాయకుడు మోహన్ రెడ్డి, తిరుపతయ్య, పుట్టపక రాము, రాము తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ మహారాజ్ జయంతిని జాతీయ సెలవుదినంగా ప్రకటించాలి

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతీయుడిగా మన దేశం కోసం, ధర్మం కోసం పోరాడిన శివాజీ మహారాజ్ అభిమాని. గత సంవత్సరం కాలంగా చత్రపతి శివాజీ మహరాజ్ అనే ఫౌండేషన్‌ని స్థాపించిన హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త చంద్రశేఖర్ దశరథరావ్ చవాన్. సోమాజీ గూడా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ శివాజీ మహారాజ్ మన దేశం కోసం మన ప్రజల కోసం మన ధర్మం కోసం ఆయన త్యాగాలను ఆయన గొప్పతనాన్ని ప్రతి ఒక్క భారతీయునికి తెలియాలనే ప్రయత్నం భాగంగా అన్ని పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, పార్లమెంట్తో పాటు అన్ని రాష్ట్ర సచివాలయాల్లో చత్రపతి శివాజీ మహరాజ్ ఫోటోను ప్రదర్శించాలి జాతీయ గీతం మాదిరిగానే, పాఠశాలలు, అసెంబ్లీలు, పార్లమెంట్ మరియు ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల సమయంలో శివాజీ మహరాజ్కు అంకితం చేసిన శ్లోకాన్ని తప్పనిసరిగా పాడాలి. ఆయన జయంతి సందర్భంగా నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలకు హాజరై దేశం కోసం చేసిన త్యాగాలను గౌరవించాలి.శివాజీ కోటలను వాటి చారిత్రక ప్రాముఖ్యత మరియు సాంస్కృాఎతిక గౌరవం కోసం పునరుద్ధరించాలి. మరియు సంరక్షించాలి, వాటిని పునర్నిర్మించాలి. ప్రభుత్వం అన్ని శివాజీ కోటలను పర్యాటక ప్రాంతాలుగా గుర్తించాలి. శివాజీ మహారాజ్ విగ్రహాలు దేశవ్యాప్తంగా ప్రతి గ్రామంలో పెట్టాలి. దేశవ్యాప్తంగా శివాజీ విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు ఎటువంటి పరిమితులు లేకుండా అనుమతి ఇవ్వాలి. ఫిబ్రవరి 19వ తేదీని హైందవి స్వరాజ్య అభియాన్ దివస్ మరియు జాతీయ సెలవుదినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# సామాన్యుల భూములను కాపాడాలి





మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 8): మణికొండ మున్సిపల్‌లోని నెక్నాంపూర్ గ్రామ ప్రజలు స్థానిక 7వ వార్డు నెంబర్ కౌన్సిలర్ పద్మారావు, కుంబగళ్ల ధనరాజ్, గుంటి జయరాజు ఆద్వర్యంలో విలేఖరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ నెక్నాంపూర్ గ్రామ పంచాయితి సర్వే నెంబర్ 31 మొత్తం విస్తీర్ణం 59.14 గుంటలు. ఈ సర్వే నెంబర్ భూమిని 26.10.2002 జి.వో నెం. 803 ఆంధ్ర ప్రదేశ్ సెక్రటేరియట్ ఉద్యోగులకు కేటాయించారు. ఇందులో నుండి స్థానికంగా ఉన్న గ్రామస్తులకు 5 ఎకరాలు భూమి కేటాయించారు. ఇందులో 29.5.2006 రోజున డి/739/2006 మరియు తేది 24.6.2008 డి/2428/2008 తహసిల్దార్ ఫైల్‌నెంబర్ డి/932/2010. ఈ ఫైళ్ల ఆధారంగా 242 పట్టాలు గ్రామస్తులకు ఇవ్వడం జరిగింది. ఇది మిలటరి బార్డర్ దగ్గరగా ఉండడం వలన వారి నుండి ఎన్‌ఓసి తీసుకొని ఇండ్లు కట్టుకున్నారు. ఈ మధ్య వక్ఫ్ బోర్డు స్థలము అని బోర్డులు పెట్టడం, పీకేయడం జరిగింది. స్థానికంగా ఉన్న పోలీసులు గ్రామస్తులను ఇండ్లు కట్టుకోనివ్వకుండా పికెట్ వేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాజపత్రము 4.8.2005 సర్వే నెంబర్ 31లో 13-26 గుంటలు వక్ఫ్ బోర్డు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు వాళ్లకి కేటాయించారు. వీరికి కేటాయించిన స్థలం హద్దు బందులు ఉత్తరం వైపు, పుప్పాలగూడ గ్రామం ధక్షణం వైపు అలిజాపూర్‌గ్రామం, పడమర దక్షణంవైపు సర్వే నెంబర్ 20, తూర్పు మరియు దక్షిణం సర్వే నెంబర్ 28గా హద్దులు నిర్ణయించారు. కాబట్టి మాకు ఇచ్చినటువంటి స్థలం దక్షణం వైపు ఉంది. వక్ఫ్ బోర్డు వారికి 13 -26 గుంటలు ఉత్తరం వైపు ఉంది. కాబట్టి వారి స్థలం వారికి చూపించి ఎవరి స్థలం ఎక్కడుందో చూపించి మా స్థలం మాకు ఇప్పించాలని స్థానికులు కోరుతున్నారన్నారు. ఉన్నతాధికారులు వీటిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు బలంగా కోరుతున్నామన్నారు.



## విద్యార్థుల ఆత్మహత్యపై ప్రభుత్వం
# సమగ్ర విచారణ జరపాలి

- బాధ్యులను కఠినంగా శిక్షించాలి
- వికారాబాద్ జిల్లా అంబేడ్కర్ సంఘాల జిల్లా నాయకులు అంజి రావణ్



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 08): భువనగిరి పట్టణంలో బీచ్ మహిళ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కోడి భవ్య (15) గాదె వైష్ణవి(15) అనే ఇద్దరు విద్యార్థునులు హాస్టల్లో ఉరేసుకొని శనివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డారని ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని అంబెడ్కర్ సంఘాల జిల్లా నాయకులు అంజి రావణ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అంజి రావణ్ మాట్లాడుతూ... సాయి కృప డిగ్రీ కళాశాల ఆవరణలో ఉన్న ఎస్సీ హాస్టల్ లో ఈ ఘటన చోటు చేసుకుందని విద్యార్థినులను కౌన్సెలింగ్ పేరుతో పి ఈ టి, వార్డెన్, ఆటో డ్రైవర్లు కలిసి నిబంధనలకు విరుద్ధంగా విచారణ చేసినారని అన్నారు. కనీసం విద్యార్థినుల తల్లిదండ్రులకు తెలియజేయలేదని ఈ ఘటన వారం రోజులుగా జరుగుతున్నప్పటికీపై అధికారుల దృష్టికి సైతం తీసుకెళ్లలేదని అన్నారు. కౌన్సిలింగ్ పేరుతో విద్యార్థులు మనస్థాపానికి గురయ్యారని అన్నారు.జిల్లా కలెక్టర్ అధికారులు స్పందించకపోవడం కనీసం కుటుంబాలను పరామర్శించకపోవడం అన్యాయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కుటుంబాలను పూర్తిగా ఆదుకుని ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని అలాగే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డిని కలిసిన మాడ్గులకు రాబోయే నూతన సి.ఐ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 08): మాడ్గుల సి.ఐగా పనిచేస్తున్న రాజశేఖర్‌ను స్పెషల్‌బ్రాంచ్ కు, అదే విధంగా స్పెషల్‌బ్రాంచ్ నుండి ఎస్. విష్ణువర్ధన్‌రెడ్డిని మాడ్గుల నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా కేటాయిస్తూ ఈనెల 7న రాచకొండ పోలీస్ కమీషనర్ ఉత్తర్వులు జారీచేసిన విషయం విధితమే. ఈ మేరకు మాడ్గుల మండల పోలీస్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టనున్న ఎస్. విష్ణువర్ధన్‌రెడ్డి గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు కెఎన్‌ఆర్ సేవాదళం అధ్యక్షులు మెకానిక్ బాబా తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నట్లు ఆయన వివరించారు.

## గ్యాస్ కనెక్షన్ల వివరాలు ఆన్‌లైన్‌లో
# తప్పులు లేకుండా నమోదు చేయాలి

★ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



ఆన్ లైన్ డాటా ఎంట్రీని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ.

నవాబుపేట్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి08):గ్యాస్ కనెక్షన్లకు సంబంధించిన వివరాలను తప్పులు దొర్లకుండా ఆన్ లైన్‌లో నమోదు చేయాలని జిల్లా ఆదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు. గురువారం ఆయన నవాబ్‌పేట్ మండలంలోని నవాబ్‌పేట్, చిట్టి గడ్డ, దాతాపూర్ గ్రామాల్లో ప్రజా పాలనలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల్లో గ్యాస్ కనెక్షన్లకు సంబంధించి క్షేత్రస్థాయిలో పర్యటించి డాటా ఎంట్రీని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆన్లైన్ డాటా ఎంట్రీలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు పొందే విధంగా డాటా ఎంట్రీని చేపట్టాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్,తహసీల్దార్ జయరాం, ఎంపీఓ విజయ్ కుమార్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## సంత్ సేవాలాల్ జయంతిని
# సెలవు దినంగా ప్రకటించాలి

సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురామ్ రాథోడ్



సమావేశంలో పాల్గొన్న బంజార నాయకులు

కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 08):బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ జయంతి ఫిబ్రవరి 15 న ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని సేవాలాల్ సేనా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురామ్ రాథోడ్ నాయక్ కోరారు. గురువారం మండల కేంద్రంలో సేవాలాల్ జయంతి ఉత్సవాలను పురస్కరిం చుకుని సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కందుకూరు మండలంలోని బజార సేనలు ఏకమై సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవాలని కోరారు. మండల కేంద్రంలో జరిగే జయంతి కార్యక్ర మంతో పాటు, శోభయాత్రను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సేవాలాల్ సేనా రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీం లాల్ పవార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర రాజు నాయక్, స్టీరింగ్ కమిటీ సభ్యులు బానోత్ బాలు నాయక్,మోహన్ నాయక్, రవి నాయక్, భాస్కర్ నాయక్, బన్సీలాల్ నాయక్, విస్లావత్ శ్రీను నాయక్, భజ్జు నాయక్, శంకర్, నాయక్, నరేందర్ నాయక్, రమేష్ నాయక్, ఉపేందర్ నాయక్, మల్లేష్ నాయక్, చత్రు నాయక్, మల్లేష్, బిక్కు, జగన్, దేవి సింగ్, శ్రీను లు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా దాత రవికాంత్ గుప్తా సహకారం



ఆర్యవైశ్య సత్రం కోసం ముందుకువచ్చిన దాతలు.

కీసర,మేజర్ న్యూస్: కీసరగుట్ట శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రంకు దాతలుగా కొలగొంట్ల భీమేశ్వర స్వామి గుప్త లీలా రవికాంత్ గుప్తలు ముందు కు వచ్చారు. నిత్యాన్నదాన సత్రంలో నెలకొన్న పలుసమస్యలు గుర్తించిన దాతలు వారు భక్తుల అవసరరార్థం 10 క్రేప్టోం సీలింగ్ ఫాన్స్,10 ఎల్ఈడి ట్యూబ్ లైట్స్, ఎలక్ట్రిక్ మోటార్ సైజ్ వన్ అండ్ హాఫ్ ఇంచ్‌లను స్వచ్చందంగా అందజేశారు. దాతల కుటుంబ సభ్యులకు అందరికి సత్రం యాజమాన్యం తరుపున ప్రత్యేకంగా కీసరగుట్ట శ్రీ వాసవి ఆర్యవైశ్య సత్రం చైర్మన్ బెలిదె రమేష్ గుప్తా ధన్యవాదములు తెలియజేశారు.

# తాండూరు నియోజకవర్గం ఓటర్ల సంఖ్య

## మొత్తం 2,43,849గా తుది జాబితా ప్రకటన

- తుది జాబితాను ప్రకటించిన అధికారులు
- నేడే రాజకీయ పార్టీల నేతలతో సమావేశం
- ఆర్డీఓ శ్రీనివాస్ రావు వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08): తాండూరు నియోజకవర్గం మొత్తం ఓటర్ల తుది జాబితాను గురువారం నాడు అధికారులు ప్రకటించారు. మొత్తం ఓటర్ల సంఖ్య రెండు లక్షల నాలపై మూడు వేల ఎనిమిది వందల నాలపై తొమ్మిది మంది ఓటర్లు ఉన్నట్టు ప్రకటించారు. ఇందులో పురుషుల ఓట్లు: 118228, లు:125614 ఓటర్లు ఉండగా వీరితో పాటు ట్రాన్సజెండార్స్ 7 ఓట్లు కలిగి ఉన్నారు.ఇందుకు సంబంధించి తుది జాబితాను ప్రకటించినట్లు ఆర్డీఓ శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. జనవరి నెల నాటికి పద్దెనిమిది సంవత్సరాలు నిండిన యువతి-యువకులచే నూతన ఓట్లకై దరఖాస్తులు చేసుకున్న తర్వాత ఈ తుది జాబితాను ప్రకటించినట్లు ఆర్డీఓ శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. అందుకు గాను నేడు శుక్రవారం నాడు వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు,అందుకు సంబంధించిన సమాచారాన్ని ఆయా పార్టీల వారికి తెలియజేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి.



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి08): జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి గురువారం జిల్లా పోలీస్ కేంద్రాన్ని సందర్శించారు. త్వరలో జిల్లాకు పోలీస్ అభ్యర్థులు శిక్షణ కొరకు మన జిల్లా శిక్షణ కేంద్రానికి రాబోతున్నారు, అందుకు సంబందించిన అన్నీ రకాల ఏర్పాట్లను పరిశీలించారు. పోలీస్ శిక్షణ కొరకు రాబోయే పోలీస్ సిబ్బందికి వసతులలో ఎలాంటి ఇబ్బంది ఉండకుండా అన్ని రకాల ఏర్పాట్ల ను మరియు పరేడ్ గ్రౌండ్, బ్యారెక్ లు, మంచి నీటి సౌకర్యం, మరుగుదొడ్లు, తరగతి గదులు, వంటగది, క్లాస్ రూమ్స్,బిఓఎసి ట్రాక్ మొదలగున వాటిని ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డీటీసీ ప్రిన్సిపాల్ మురళీధర్, డీటీసీ వైస్ ప్రిన్సిపాల్ విజయ్, ఎస్ఐ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరాయుధీకరణ వైపు ప్రపంచ దేశాలు అడుగులు వేయాలి

## మందు పాతర్ల నిర్మూలన ప్రతి దేశం ప్రథమ కర్తవ్యం కావాలి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మానవ వినాశక మందు పాతర్లను అన్ని దేశాలు నివారించాలని నవభారత్ నిర్మాణ సంగ్, భారతీయ శాంతి పర్యావరణ పరిరక్షణ సంస్థ ల ప్రతినిధులు కోరారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఇండియన్ క్యాంపెయిన్ టు బ్యాన్ ల్యాండ్ మైన్స్ అండ్ క్లస్టర్ మునిసన్స్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఫర్ పీస్ డిసార్ మెంట్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సూరేపల్లి రవికుమార్ , డాక్టర్ బాలక్రిష్ణ తుర్వేలు మాట్లాడారు. 1997లో కెనడా దేశంలో జరిగిన ప్రపంచ దేశాల సదస్సులు 95 శాతం దేశాలు మందు పాతర్ల వినాశనానికి ఒప్పంద పత్రాలపై తమ అంగీకారాన్ని తెలిపాయని చెప్పారు. నోరులేని మూగజీవాలు మందు పాతర్లకు వందల్లో బలవుతున్నాయని అన్నారు. యూరప్ దేశాలు ఇప్పటికే మానవ వినాశకర మందు పాతర్ల విధ్వంసానికి అంగీకారాలను తెలిపాయని గుర్తు చేశారు. భారతదేశం మాత్రం చుట్టూ ఉన్న పాకిస్తాన్, చైనా ,బంగ్లాదేశ్ వంటి ఉగ్రవాద ప్రేరేపిత దేశాల కారణంగా ,వీటి విధ్వంసానికి ముందడుగు వేయలేక పోతుందని తెలిపారు. యుద్ధాలలో విరివిగా వాడే ఈ క్లమోర్ మైన్ ల కారణంగా అమాయకులు సైతం బలైపోతున్నారనే విషయం తమ సర్వేల్లో తేలిందని పేర్కొన్నారు. కనుక ఈ వినాశకర విధ్వంసకర క్లేమోర్ మైన్ రకానికి చెందిన మందు పాతరులను సమూలంగా అరికట్టాల్సి నటువంటి అవసరం అన్ని దేశాల భుజస్కందాలపై ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సంస్థ ప్రధాన కార్యదర్శి సుధాకర్, ప్రొఫెసర్ దీక్షిత్, ప్రొఫెసర్ ఆర్కే స్ఫూర్తి ,ఎవరెస్టు పర్వతా రోహకుడు కొండ సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారిక సమావేశాలలో మహిళ కార్పొరేటర్లతో వారి భర్తలు

- మహిళ రిజర్వేషన్ కు,మహిళ సాధికారతకు విలువ ఎక్కడ? ...
- జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ని కలిసి అభ్యంతరం వ్యక్తం చేసిన మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో బుధవారం నాడు జోనల్ కమిషనర్ అద్వర్యంలో ప్రజాప్రతినిధులు, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి అభివృఎద్ధి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళ కార్పొరేటర్లతో పాటు వారి భర్తలు కూడా సమావేశంలో పాల్గొనడం చట్ట విరుద్ధమని ఈ సంఘటన మహిళలను అవమానించడమేనని మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతా రెడ్డి గురువారం జోనల్ కమీషనర్ స్నేహ శబరిష్ కు పిర్యాదు చేసింది. ఒక మహిళ అధికారిగా ఈ విషయాన్ని కండిచి చర్యలు తీసుకోవాలి అని కోరుతున్నాను. ఇలాంటి సమావేశాలను అనుమతిస్తే కౌన్సిల్ సమావేశంలో కూడా మహిళ కార్పొరేటర్ లతో పాటు వారి భర్తలను కూడా అనుమతి ఇస్తారా? పురుష కార్పొరేటర్లతో పాటు వారి భార్యలను కూడా అనుమతి ఇస్తారా?ఇలా చేసుకుంటూ పోతే మహిళ రిజర్వేషన్ కు,మహిళ సాధికారితకు విలువ ఎక్కడిది?ఒక మహిళగా,మాజీ కార్పొరేటర్ గా,అడ్వకేట్ గా ఈ విషయాన్ని తీవ్రంగా కండిస్తున్నానని బొబ్బ నవతా రెడ్డి అన్నారు..ఇట్టి సంఘటనలు డివ్యూటీ కమిషనర్ కార్యాలయంలో కూడా జరుగుతున్నాయని .ప్రజా సమస్యల పై మాట్లాడటానికి అధికారుల దగ్గరకు పోయినప్పుడు వారి భర్తలు కూడా వెళ్తున్నారు.దీన్ని కూడా ఆపవలసి ఉంది.ఒక మహిళ అధికారిగా విషయాన్ని అర్థం చేసుకొని మరోసారి ఈ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటారని ఆశిస్తునన్నారు.

# జి.ఓ.నెం. 317ను సవరించి నర్సింగ్ ఉద్యోగులకు తగిన న్యాయం చేయాలి : రాపోలు శేఖర్

సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃజి.ఓ.317ను సవరించి, నర్సింగ్ ఉద్యోగులకు తగిన న్యాయం చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వంకు బాధిత నర్సింగ్ ఉద్యోగులు తమ బాధను మొరపెట్టుకుంటున్నారు. ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులు రాపోలు శేఖర్,సురోజు,మమతలు మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలులోకి తెచ్చిన 317 జి.ఓ. ద్వారా తాము స్థానికతను కోల్పోయి కుటుంబానికి ఎంతో దూరంగా గడపవల్సి వస్తోందని వారు ఆవేదనను వ్యక్తంచేశారు. 2021లో సుమారు 2418 మంది నర్సింగ్ ఉద్యోగులుగా నియామకం పొందడం జరిగిందని,వీరిలో సుమారు 700 మంది ఉద్యోగులు స్థానికతను కోల్పోయారని,ఉద్యోగం పొందిన 6నెలలకే 317 జి.ఓ.ను తెచ్చి,గత ప్రభుత్వం సీనియారిటీ పేరుతో తమ స్థానికతను లెక్క చేయకుండా సుదూర ప్రాంతాలకు బదిలీ చేయడంవల్ల తాము కుటుంబానికి దూరంగా బ్రతుకు జీవనాన్ని కొనసాగించవల్సి వస్తోందన్నారు. 317 జి.ఓ.ను సవరించాలని పలుమార్లు గత ప్రభుత్వానికి విన్నవించినప్పటికి ఏమాత్రం స్పందించకపోవడం ఎంతో బాధకరమన్నారు. కోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికి కోర్టు



ఆర్డర్కూడా గత ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. నూతన కాంగ్రెష ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో వెల్లడించిన విధంగా సి.ఎం. ఇచ్చిన హామీ ప్రకారం జి.ఓ.ను సవరించి, తమను స్థానికత ఆధారంగా స్థానిక జోన్లకు ఆలాట్ చేసి ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి వారు విన్నవించారు.

## రెగ్యూలరైజ్ అయిన ఉద్యోగులకు శుభకాంక్షలు తెలిపిన టి.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి.కృష్ణా యాదవ్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃతెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణాయాదవ్,డిపార్టుమెంట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్లో గత 18 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిలో సహాయ శిక్షణ అధికారులుగా పనిచేస్తూ ఈ మధ్య కాలంలో ఏల్. సుధాకర్రెడ్డి అధ్యక్షతన వారి కార్యవర్గంతో రెగ్యూలరైజ్ అయిన 230 మంది ఉద్యోగులకు ప్రత్యేకంగా ఎం.బి. కృష్ణా యాదవ్ శుభకాంక్షలు తెలిపారు. రెగ్యూలరైజ్ అయిన వెంటనే టి.ఎన్.జి.ఓ.లో సభ్యత్వం తీసుకున్నందున డిపార్టుమెంట్ ఆఫ్ ఎంప్లాయ్మెంట్ అండ్ ట్రైనిం ఎంప్లాయీస్ సెంట్రల్ ఫోరంలో వైస్ ప్రెసిడెంట్గా ఏల్.సుధాకర్రెడ్డి,జాయింట్ సెక్రెటరిగా చాంద్ పాషలు నియమితులయినందుకు వారిని శాలువాకప్పి ఘనంగా సత్కరించిచ శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ అధికారులుగా జాకీర్ హుస్సేన్,బి.శ్రీనివాస్,సయా శిక్షణ అధికారులు సుదర్శన్,శివ నాయక్, ప్రవీణ్రెడ్డి, బాలవర్ధిరాజు, శ్రీదేవి,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మృతిచెందిన కాంగ్రెస్ కార్యకర్తకు డిసిసి ఉపాధ్యక్షులు వై.విగౌడ్ నివాళి



మాడ్గుల, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 08): మాడ్గుల మండలం సుద్ధపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త గ్యార లచ్చయ్య గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ బుధవారం మృతిచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న సుద్ధపల్లి తాజా మాజీ సర్పంచ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్కమిటి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ లచ్చయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను పరామర్శించి అధైర్యపడవద్దు, అండగా కాంగ్రెస్ పార్టీ ఉందని భరోసానిచ్చారు. లచ్చయ్య మృతదేహానికి నివాళులర్పించినవారిలో డిసిసి ఉపాధ్యక్షులు వై.వి వెంట స్థానిక నాయకులు గజ్జ వెంకటేశ్వర్లు, గ్యార అంజయ్య, కొల్కులపల్లి ఎల్లయ్య, మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, ఏర్పుల యాదయ్య, బాడిగ బాలయ్య తదితరులు ఉన్నారు.

# విద్యుత్ షాక్కు గురై యువకుడు మృతి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి08):ఓ యువకుడు మామిడిపల్లి గ్రామం హార్డ్ వేర్ పార్క్ ఫేజ్ -11 లో పని చేస్తూ విద్యుత్ షాక్ కు గురై చికిత్స పొందుతూ మృతి చెందాడు.ఈ ఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. యూపీ రాష్ట్రానికి చెందిన మొహమ్మద్ కేఫ్ రాజా (20) జీవనోపాధి కోసం హైదరాబాద్ కు వచ్చి గ్లాస్ వాల్ కంపెనీ లో గ్లాస్ ఎలివేషన్ వర్క్ చేస్తున్నాడు. ఈనెల 7న మామిడిపల్లి గ్రామం హార్డ్వేర్ పార్క్ లోని ఇంటరాక్టివ్ డేటా సిస్టమ్స్ లిమిటెడ్ లో గ్లాస్ ఎలివేషన్ వర్క్ చేస్తున్నప్పుడు సాయంత్రం సుమారు 6:40 గంటలకు ఇనుప స్కా మడతపై వెలుతురు తక్కువగా ఉండటంతో, పక్కనే ఉన్న లైట్ ను తిప్పడంతో విద్యుత్ షాక్ కు గురై కింద పడిపోయాడు. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం శంషాబాద్ లోని ట్రిడేంట్ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం స్టార్ హాస్పిటల్ నానక్ రామ్ గూడకు తరలించగా 7:58 గంటలకు చికిత్స పొందుతూ మహమ్మద్ కైఫ్ రాజా మరణించినట్లు వైద్యులు ప్రకటించారు.ఈ విషయంపై అతని మేనమామ రియాజుద్దీన్ అన్సారీ ఫిర్యాదు మేరకు, పహాడీ షరీఫ్ ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గో మాతను రాష్ట్ర మాతగా ప్రకటించాలంటూ సంతకాల సేకరణ చేపట్టిన తెలంగాణ భజరంగ్ సేనా

సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃబజరంగ్ సేనా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్రావు ఆధ్వర్యంలో గురువారం గో మాతను రాష్ట్ర మాతగా ప్రకటించాలంటూ ఉప్పర్పల్లి సాయిబాబా దేవాలయం ప్రాంతంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్రావు,సంఘం ప్రధాన కార్యదర్శి సూర్య శుక్లా,ఆలయ కమిటీ ఛైర్మన్ ఏ.సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి హైదరాబాద్ బుక్ ఫెయిర్



ముషీరాబాద్,మేజర్న్యూస్ : ఇందిరాపార్కు వదద గల ఎన్టీఆర్ స్టేడియంలో నేటి నుండి ఫిబ్రవరి9 నుండి 19 వరకు 36వ హైదరాబాద్ జాతీయ పుస్తకప్రదర్శన ప్రారంభమవుతుంది. మొత్తం 365స్టాల్స్ ఏర్పా టు చేసారు. మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ పుస్తకప్రదర్శన ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 2గం.ల నుండి రాత్రి గం.8.30వరకు ఈ ప్రదర్శన ఉంటుందన్నారు. ఈమేరకు హైదరాబాద్ బుక్ఫెయిర్ అధ్యక్షులు,కవి జూలూరు గౌరీశంకర్, నిర్వాహకులు - ఆర్.వాసు, నారాయణ రెడ్డి, కోయచం ద్రమోహన్, శోభన్బాబు, బాల్రెడ్డి ఓపత్రికాప్రకటనలో తెలిపారు..